క్లుప్తంగా

వ్యవసాయ విస్తరణ అధికారికి సన్మానం

ధారూరు: రైతులకు పన్నెండేళ్ల పాటు సుదీర్ఘ సేవలందించిన ధారూరు వ్యవసాయ విస్తరణ అధికారి సంజూరాథోడ్‌ను గురువారం రైతులు సన్మానించారు. మండల పరిధిలోని గురుదోట్ల క్లస్టర్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ధారూరు రైతు వేదికలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ధారూరు క్లస్టర్‌లో రైతులకు ఏ సమస్య వచ్చినా సకాలంలో పరిష్కరించే వారని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శిరీష, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు



మాట్లాడుతున్న సీఐ సంతోష్ కుమార్

తాండూరు టౌన్: సీసీ కెమెరాలతో నేరాలు అదుపు చేయొచ్చని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పోలీసులు పలు పెట్రోల్ పంపులు, హోటళ్లు, స్వీట్ హౌజ్‌లు, ఆస్పత్రుల యాజమాన్య సభ్యులతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. నేటి ఆధునిక ప్రపంచంలో నేరాల నియంత్రణకు, నేరస్తుల పట్టివేతకు టెక్నాలజీ ఎంతగానో సహకరిస్తుందన్నారు. ముఖ్యంగా వాణిజ్య దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి

కుల్కచర్ల: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం పుట్టాపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య తండ్రి అంజిలయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నిరుపేదలకు బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు కొత్త బలిజ రాజు, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిందెంగడ్డ తండా మాజీ సర్పంచ్ తుల్జ్యానాయక్, అంజిలయ్య, శ్రీశైలం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు

ఇంచార్జి ఎంపీఓ భాస్కర్ గౌడ్



మురుగుకాల్వను శుభ్రం చేయిస్తున్న భాస్కర్ గౌడ్

కుల్కచర్ల: పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంగా ఉండొద్దని, మురుగుకాల్వను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఇంచార్జి ఎంపీఓ భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహడ్ గ్రామంలో పారిశుద్ధ్యపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్‌గౌడ్ మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయన్నారు. ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇండ్ల ఆవరణలో, రోడ్లపక్కన ఎక్కడ కూడా మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కవిత, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, చిల్ల వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్, రఘురాములు, ఆంజనేయులు, గోపాల్, కారోబార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్‌ముదిరాజ్

పరిగి: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలని, హక్కుల సాధనకు కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 6న జిల్లా కేంద్రంలో నిర్వహించబోయె సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు.

పల్లె పోరుకు సిద్ధం

- ఎనిమిది నెలలుగా ప్రత్యేక పాలన
- ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ సంకేతాలు
- నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు



గ్రామపంచాయతీ కార్యాలయం



ఓటర్ల తుది జాబితాను ప్రదర్శిస్తున్న పంచాయతీ కార్యదర్శి (ఫైల్)

దౌల్తాబాద్: అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. తదుపరి పంచాయతీ ఎన్నికల సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన సాగుతుంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ సంకేతాలు రావడంతో ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2తో పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. దీంతో పాలన ప్రత్యేక అధికారులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం వారి పాలన మూడు నెలలకు మించి కొనసాగించడానికి వీలులేదు. కానీ ఎనిమిది నెలలు దాటడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. సీఎం ప్రకటన, ప్రభుత్వ సంకేతాలతో ఇప్పటికే ఓటరు జాబితా, సవరణ వంటివి అధికారులు సిద్ధం చేశారు. వాటిని ఓటర్లు సరి చూసుకోవడానికి వీలుగా పంచాయతీ కార్యాలయాల్లో ఉంచారు.

కుంటుపడుతున్న అభివృద్ధి

సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన సాగుతుంది. దీంతో వారు వారివారి విధుల్లో బిజీగా ఉండడంతో పాలన గాడి తప్పింది. ఇప్పటికే పలుమార్లు పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మార్పు రావడంలేదు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. అయితే ప్రతి చిన్న పనికి ప్రత్యేకాధికారుల అనుమతి అవసరం. వారు అందుబాటులో లేని సమయాల్లో కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీల్లోని విధులు ఎలాగో అలా నెట్టుకువస్తున్నారు. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. రాష్ట్రం నుంచి విడుదల కావాల్సిన నిధులు కూడా ఏడాదిగా రావడంలేదు.దీంతో గ్రామాల అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయింది. గతంలో తాము సొంత డబ్బులు ఖర్చు చేసి పనులు పూర్తి చేశామని, వాటి బిల్లులు రాక మాజీ సర్పంచులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

సందడిగా గ్రామాలు..

పంచాయతీ ఎన్నికల ప్రకటన ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉండడంతో ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడంతో గ్రామాల్లో సందడి మొదలైంది. ఆశావహుల్లో కదలిక ఏర్పడి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు ఉన్నారు. సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం కోసం మండల నాయకులను, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను ఎవరికి వారు మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. వారు నిర్వహించే ఆయా కార్యక్రమాల్లో వారు పాల్గొంటున్నారు.

బీసీలకు సముచిత స్థానం

- ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



మాట్లాడుతున్న ఆనంద్‌గౌడ్

మర్పల్లి: భారతీయ జనతాపార్టీ చట్టసభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించిందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి నాగయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌గౌడ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగ్రామిగా నిలిపారన్నారు. ఏ పార్టీకి సాధ్యం కాని విధంగా తాము అత్యధిక సభ్యత్వం చేయించామన్నారు. దీంతో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బీజేపీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభత్వ జిల్లా ఇన్‌చార్జి భాను ప్రకాశ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సీబీఎస్ నాగయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మహేశ్వరి, మండల అధ్యక్షురాలు అన్నపూర్ణ, మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ శాంతప్ప, బలరాంగౌడ్, మధుకర్, జైపాల్, సాయికృష్ణ, తుల్జయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే అవసరం

జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

మర్పల్లి: ప్రభుత్వం త్వరలో అందించనున్న కుటుంబ డిజిటల్ కార్డుల కోసం ప్రతి కుటుంబం నుంచి సమగ్ర సర్వే నిర్వహించి, వివరాలు సేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సర్వే అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ గ్రామంగా కుటుగంట గ్రామ పంచాయతీలో అధికారులు సర్వే పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. సర్వే పనులను ఈ నెల 7వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఇక ముందు డిజిటల్ కార్డుదారులకు అమలు చేస్తారన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రవిందర్, బ్లాక్-2 అధ్యక్షుడు కృష్ణారెడ్డిలు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఇప్పటికే మూడు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య, తహసీల్దార్ మునిరుద్దీన్, ఏఈఓ శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములుయాదవ్, రమేష్, సురేష్, దివాకర్, మాజీ అధ్యక్షుడు రవీందర్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఫసి, సంజీవరెడ్డి, ఈశ్వర్, మహేష్, కృష్ణ ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వికారాబాద్, తాండూరు నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడి అలరింపజేశారు. తాండూరులోని శాంతినగర్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు ఉప్పరి స్వరూప, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

❖ ఆలంపల్లిలో ప్రారంభమైన ఉత్సవాలు

అనంతగిరి: వికారాబాద్ పట్టణం ఆలంపల్లిలో వెలసిన లక్ష్మీఅనంతపద్మనాభ స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువా రం ఉదయం అనంతగిరి గుట్ట లక్ష్మీఅనంతపద్మనాభస్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్ల కీ సేవతో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మార్గమధ్యలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, మంగళ హారతులతో పూజలు చేసి స్వాగతం పలికారు. సాయంత్రం ఆలంపల్లి ఆలయంలో ధ్వజారోహనం చేపట్టారు.

❖ ఫారెస్టు అధికారులకు అవగాహన

అనంతగిరి: వ్యవప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని వికారాబాద్‌లోని అనంతగిరి ఫారెస్టు అధికారులు, సిబ్బందికి ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పాము కరిచినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

❖ కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

బొంరాస్‌పేట: మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలకు గాను క్షమాపణ చెప్పాలని బీసీసెల్ మండల అధ్యక్షుడు రవిగౌడ్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే మంత్రి కొండా సురేఖ అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు.

❖ కుంకుమార్చన

ధారూరు: కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఒకరినొకరు వాయినాలు, ప్రసాదాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

అండర్14 క్రికెట్‌లో ప్రథమ బహుమతి



ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్: 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో అండర్14 కొడంగల్ జోన్ విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ బహుమతి కై వసం చేసుకున్నారు. గురువారం జిల్లాలో నిర్వహించిన పోటీల్లో కొడంగల్ జోన్ విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా కొడంగల్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పీఈటీ అజీజ్, హస్నాబాద్ జెడ్పీహెచ్ఎస్ పీడీ అనిల్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రైతు డిక్లరేషన్‌ను అమలు చేయాలి

భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

పరిగి: కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ సభలో రైతులకు ప్రకటించిన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో రైతు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న చలో కామారెడ్డి రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ స భలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామ న్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, కౌలు రైతులకు రూ.15వేల రైతు భరోసా ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రవికుమార్, ఆనందం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

దోమ: కార్యకర్తల సంక్షేమానికి బీజేపీ పనిచేస్తుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప పేర్కొన్నారు. గురువా రం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రా మంలో వెన్నచెట్టి నర్సింహులు తల్లి ఇటీవలే అకాల మృతి చెందారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు ప్రహ్లాదరావుతో కలిసి బాధి త కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, శ్రీనివాస్, చిన్నా, సురేశ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

కుల్కచర్ల: ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని పీఎస్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో దుర్గామాత మాలధారణను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు హరికృష్ణ, ఆలయ పూజారి పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి తదితరులు

చైర్మన్ పదవి దక్కడం హర్షణీయం

బొంరాస్‌పేట: ప్రజా సేవకు అంకితమైన మండల పరిధిలోని చౌదర్‌పల్లికి చెందిన శేరిరాజేశ్‌రెడ్డికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కడం హర్షణీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని శేరి రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి సన్మానించారు. తమ మండలానికి జిల్లా పదవి దక్కడం ఆనందంగా ఉందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు, జిల్లాలోని ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసినవారిలో మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, మల్లేశ్, సీనియర్ నాయకుడు రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీవీవీ సన్మానం

తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు రాజేశ్‌రెడ్డి, సతీమణి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు జ్యోతిరెడ్డిని పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. ప్రజాసేవలో ఉన్న మండల నాయకులను ప్రభుత్వం గుర్తించి పదవులు ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బాకారం చంద్రశేఖర్, అనిల్‌కుమార్, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

అందరి సహకారం తప్పనిసరి

ఆర్డీఓ వాసుచంద్ర



పరిగి: కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఆర్డీఓ వాసుచంద్ర తదితరులు

పరిగి: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వేకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సహకరించాలని ఆర్డీఓ వాసుచంద్ర పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 3నుంచి 7వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలంటే ఈ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే కుటుంబం మొత్తానికి ఒకే కార్డు ఉంటుందన్నారు. ఆ కార్డుతో అధికారులకు సమాచారం తెలుసుకోవడం సులువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంత్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనం



తాండూరు టౌన్ సాయిపూర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

తాండూరు టౌన్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తాండూరు పట్టణంలో పలు ప్రాంతాల్లోని మంటపాల్లో అమ్మవారు కొలువు దీరారు. గురువారం తొలిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పరిగిలో..

పరిగి: పట్టణ కేంద్రలో పలుకాలనీల్లోని మందిరాల్లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి బాలత్రిపురసుందరిదేవి రూపాలంకారణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు: మండల కేంద్రంలోని వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహిళలు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకించారు. పూజారి చెన్నబసవయ్య హారతి ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదలు అందజేశారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ప్రతిమలను నెలకొల్పారు. అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

బొంరాస్‌పేట: మండల కేంద్రంలోపాటు తుంకిమెట్లలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొదటిరోజు భక్తులకు బాలత్రిపురా సుందరిగా దర్శనం ఇచ్చారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్: మండలంలోని జనగాం, పెద్దేముల్, రుక్మాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. దేవినవ



ధారూరు: బాల త్రిపురసుందరి అవతారంలో దర్శమిచ్చిన అమ్మవారు

రాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు, భక్తులు ప్రతిష్ఠించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

అనంతగిరిలో..

అనంతగిరి: అమ్మవారు మొదటి రోజు శైలపుత్రి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వికారాబాద్‌లోని వైభవలక్ష్మి ఆలయం, రాంమందిరం, శివారెడ్డిపేటలోని తుల్జాభవానీమాతా ఆలయంలో, మల్లికార్జున స్వామి ఆలయం, వెంకటపూర్ తండాలోని అమ్మవారి ఆలయం, మహాలక్ష్మి ఆలయంతో పాటు ఆయా వాడల్లో ప్రతిష్ఠించిన మంటపాల వద్ద అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని గాంధీ చౌక్‌లో దుర్గ మాతను ఏర్పాటు చేసి చల్లగా చూడమ్మ అంటు పూజలు చేశారు.



పరిగి: పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



పెద్దేముల్: జనగాంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు